క్లుప్తంగా

లాభాల బాటలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్



మాట్లాడుతున్న రమేశ్

శంకరపట్నం: మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటివరకు రూ.45కోట్ల టర్నోవర్‌తో లాభాల బాటలో నడుస్తోందని జనరల్ మేనేజర్ రమేశ్ అన్నారు. గురువారం మండలంలో బ్రాంచ్ కార్యాలయాన్ని పాత భవనం నుంచి నూతన భవనానికి మార్చిన అనంతరం భవనాన్ని ప్రారంభించారు. గ్రామీణ బ్యాంకు వ్యవసాయ రంగానికి, రైతులు, చిరు వ్యాపారులకు ప్రాధాన్యమిస్తోందన్నారు. తెలంగాణవ్యాప్తంగా 427 బ్రాంచులున్నాయని అన్నారు. జిల్లాలో 56 బ్రాంచుల ద్వారా వినియోగదారులకు సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఆర్ఎం ప్రభుదాస్, బ్రాంచ్ మేనేజర్ నాగేంద్ర పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వ్యక్తులపై కేసు

వీణవంక: చల్లూరు గ్రామానికి చెందిన సార్ల శ్రీనివాస్‌ను అదే గ్రామానికి చెందిన ఎండీ అప్సర్‌తో పాటు అతడి కుటుంబ సభ్యులు కులం పేరుతో దూషించారనే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆసిఫ్ తెలిపారు. శ్రీనివాస్‌కు చెందిన వ్యవసాయ భూమిలో ఎండీ అప్సర్‌తో పాటు అతడి కుటుంబ సభ్యులు ఆరుగురు కలిసి అక్రమంగా దున్నుతుండగా.. ఎందుకు దున్నుతున్నారని అడిగినందుకు శ్రీనివాస్‌ను చంపుతామని బెదిరించడంతో పాటు కులం పేరుతో దూషించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రత్యేక బస్సులు నడపాలి



డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

హుజూరాబాద్: విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడపాలని కోరుతూ గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ అర్పితకు వినతి పత్రం అందజేశారు. జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా విద్యార్థులు బస్సులతో సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బస్సులు సమయానికి రాక కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, సామర్థ్యానికి మించి ప్రయాణం చేస్తున్నారని, ప్రమాదాలు జరిగే అవకాశముందన్నారు. నగర కార్యదర్శి అజయ్‌కుమార్, నగర సంయుక్త కార్యదర్శులు ఆరిఫ్, రాజు, సచిన్, నగర ఉపాధ్యక్షులు వరుణ్, అభినయ్, చిన్ను, అమిర్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకకు ప్రముఖుల హాజరు

జమ్మికుంట: జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, రాధిక దంపతుల కుమార్తె కావ్య–కళ్యాణ్‌రావు వివాహానికి హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్‌తో పాటు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు గురువారం హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయ అభివృద్ధికి విరాళాలు



విరాళం అందిస్తున్న గంగరెడ్డి

చొప్పదండి: పట్టణంలోని శ్రీవేంకటేశ్వర మణికంఠ ఆలయ అభివృద్ధికి పట్టణానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కొత్త గంగరెడ్డి, సుమలత దంపతులు గురువారం రూ.20,116 విరాళం ఆలయ కమిటీకి అందించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు గుర్రం హన్మంతరెడ్డి, అంజలి దంపతులు రూ.10,011, కొమ్ముల మమత, అమరేందర్ రెడ్డి దంపతులు రూ.11,116, కళ్యాం ప్రత్యూష, జైపాల్‌రెడ్డి దంపతులు రూ.10,116, గుర్రం లత, రాజేందర్‌రెడ్డి దంపతులు రూ.5,116, గుర్రం వంశీధర్‌రెడ్డి రూ.10,116, గుర్రం గంగవ్వ, మోహన్‌రెడ్డి దంపతులు రూ.5,116 విరాళమందించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఏఎంసీ మాజీ చైర్మన్ ఆరెళ్ళి చంద్రశేఖర్‌గౌడ్, శ్రీవేంకటేశ్వర మణికంఠ ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, ఉస్కె రాజశేఖర్‌రెడ్డి, ఎన్నం మునిందర్, బత్తిని ప్రశాంత్, గుర్రం సమర్‌రెడ్డి, గుర్రం ఆనంద రెడ్డి, బత్తిని సంపత్, మేడి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

• ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారంటీల్లో లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అధికారులు గురువారం మండలంలోని ఐదు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. బూర్గుపల్లి, చర్లపల్లి(ఆర్) గ్రామాల్లో నిర్వహించిన సభల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. 693 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో రాజీవ్ మల్హోత్ర పేర్కొన్నారు.

పక్కాగా అమలు చేయాలి

హుజూరాబాద్‌రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీ హామీలను పక్కాగా అమలు చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. చెల్పూర్, బొత్తలపల్లి, చిన్నపాపయ్యపల్లి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం జరిగింది. చెల్పూర్ గ్రామంలో హాజరై దరఖాస్తులను స్వీకరించి పరిశీలించారు. ఎంపీపీ రాణి సురేందర్‌రెడ్డి, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవో జయశ్రీ, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు నేరేళ్ల మహేందర్‌గౌడ్, సుంకరి స్వరూప, గిసిడి దేవేంద్ర పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

దరఖాస్తుల స్వీకరణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్ అన్నారు. చెల్పూర్ గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆర్డీవో రాజు, మండల ప్రత్యేకాధికారి సునీత తదితరులు పాల్గొన్నారు.

కాలయాపన చేయొద్దు

వీణవంక: ఆరు గ్యారంటీను కాలయాపన చేయకుండా అమలు చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. చల్లూరు, వీణవంక గ్రామాల్లో పాల్గొన్నారు. ఎంపీపీ ముసిపట్ల రేణుకతిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత, తహసీల్దార్ తిరుమల్‌రావు, ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచులు నీల కుమార్, పుదిల్ల జ్యోతి, పీఏసీఎస్ చైర్మన్ మవురపు విజయ భాస్కర్‌రెడ్డి, మాడ సాదవరెడ్డి, ఉప సర్పంచ్ ఓరెం భానుచందర్ పాల్గొన్నారు.

బొమ్మనపల్లి, చిగురుమామిడి గ్రామాల్లో..

చిగురుమామిడి: బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ప్రజాపాలన ముఖ్య ఉద్దేశమని చిగురుమామిడి జెడ్పీటీసీ గీకురు రవీందర్ అన్నారు. బొమ్మనపల్లి, చిగురుమామిడి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని కాంగ్రెస్ నేతలతో కలిసి సందర్శించారు. మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, సర్పంచులు బెజ్జంకి లక్ష్మణ్, కానుగంటి భూంరెడ్డి, ఎంపీటీసీ మిట్టపెల్లి మల్లేశం, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, దాసరి ప్రవీణ్‌కుమార్, పూల లచ్చిరెడ్డి, ఓరుగంటి భారతీదేవి, షాబుద్దీన్, మాచమల్ల రమణయ్య, కిషోర్ పాల్గొన్నారు.



గంగాధర: దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సత్యం

విశేష స్పందన

బొమ్మనపల్లి, చిగురుమామిడి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు నిర్వహించిన కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. బొమ్మనపల్లిలో 502, చిగురుమామిడిలో 567 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో నర్సయ్య తెలిపారు. చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినీతశ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి నాథ నియోల్ సందర్శించారు.

తిమ్మాపూర్‌లో..

తిమ్మాపూర్: తిమ్మాపూర్, రామకృష్ణకాలనీలో నిర్వహించారు. ఇన్‌చార్జి జెడ్పీ సీఈవో పవన్‌కుమార్ పరిశీలించారు. 1,203 దరఖాస్తులను స్వీకరించారు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంటలో..

ఇల్లందకుంట: మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్‌రెడ్డి ప్రారంభించి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీవో శంకర్, డిప్యూటీ తహసీల్దార్ వరలక్ష్మి, ఆర్ఐ రవి, ఏవో రజిత తదితరులు పాల్గొన్నారు.



అర్నకొండలో దరఖాస్తు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

పరిశీలించిన అదనపు కలెక్టర్

హుజూరాబాద్: హుజూరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 1, 2, 3, 4 వార్డుల్లో నిర్వహించారు. ప్రతి వార్డులో నాలుగు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించారు. ఒకటో వార్డులో 280 మంది, 2వ వార్డులో 240, 3వ వార్డులో 300, 4వ వార్డులో 250 మంది దరఖాస్తు చేసుకున్నారు. 3వ వార్డులో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మికిరణ్, హుజూరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.రాజు, ప్రజాపాలన కార్యక్రమ ప్రత్యేక అధికారి పద్మావతి ఏర్పాట్లను పరిశీలించారు. పురపాలక చైర్‌పర్సన్ గందె రాధిక, వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, కమిషనర్ సమ్మయ్య సందర్శించారు.

నేడు..

ప్రజాపాలన సభలు శుక్రవారం 5వ వార్డులోని పాతవాడ మూడు బజార్ల వద్ద, 7వ వార్డులోని బండ అంకూస్‌వాడలోని పాత రిజిస్ట్రేషన్ ఆఫీసు వద్ద ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 6వ వార్డులోని మారుతినగర్‌లో వెంకట్‌రెడ్డి ఇంటి వద్ద, 8వ వార్డులోని ఇప్పల్‌నర్సింగాపూర్ పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 వరకు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ సమ్మయ్య తెలిపారు.

దరఖాస్తు చేసుకోవాలి

జమ్మికుంట: అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్(రెవెన్యూ) అన్నారు. పట్టణంలో హుజూరాబాద్ ఆర్డీవో రాజారెడ్డితో సందర్శించారు. అంకుశాపూర్, గండ్రపల్లి, బిజిగిరిషరీఫ్, జగ్గయ్యపల్లి గ్రామాల్లో ప్రత్యేక అధికారి నవీన్‌కుమార్ ప్రారంభించారు. తహసీల్దార్ రజని, ఎంపీడీవో కల్పన, అధికారులు అవగాహన కల్పించారు.



చెల్పూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

సైదాపూర్ మండలంలో..

సైదాపూర్: ఆకునూర్‌లో 410, అమ్మనగుర్తిలో 461, ఆరెపల్లిలో 121, బొమ్మకల్‌లో 356 దరఖాస్తులు స్వీకరించారు. కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్ పరిశీలించారు. డిప్యూటీ తహసీల్దార్ మల్లేశం, ఆర్ఐ శరత్, ఎంపీవో సురేందర్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్యశాఖ సూపర్‌వైజర్ సమ్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

గన్నేరువరం: ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ లింగాల మల్లారెడ్డి అన్నారు. గన్నేరువరంలో ఎంపీపీ, ఎంపీడీవో స్వాతి, చీమలకుంటపల్లె, చాకలివానిపల్లె గ్రామాల్లో తహసీల్దార్ భిక్షపతి ప్రారంభించారు. గన్నేరువరంలో 309, చీమలకుంటపల్లెలో 100, చాకలివానిపల్లెలో 51 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వైస్ ఎంపీపీ న్యాత స్వప్న, సర్పంచులు పుల్లెల లక్ష్మీ, కర్ర రేఖ, నక్క మల్లయ్య, చింతలపల్లి నర్సింహారెడ్డి, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బూర వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మానకొండూర్ మండలంలో..

మానకొండూర్: మానకొండూర్, అన్నారం గ్రామాల్లో దరఖాస్తులు చేసుకునేందుకు ప్రజలు తరలిరాగా.. అధికారులు కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించారు. 2వేల వరకు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఎంపీపీ ముద్దసాని సులోచన, జెడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, తహసీల్దార్ రాజు, ఎంపీడీవో రాజేశ్వరరావు, సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, బొట్ల కిషన్, అధికారులు పాల్గొన్నారు.



తిమ్మాపూర్: పరిశీలిస్తున్న పవన్‌కుమార్

గ్రామాల్లో..

రామడుగు: రామడుగు, దేశరాజ్‌పల్లి గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. డీఆర్‌డీవో పీడీ లెంకల శ్రీలతారెడ్డి హాజరయ్యారు. ఎంపీడీవో భాస్కర్‌రావు, మండల ప్రత్యేకాధికారి ప్రియదర్శిని, తహసీల్దార్ భాస్కర్, వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రెడ్డి, రామడుగు, కొక్కెరకుంట సింగిల్‌విండో చైర్మన్లు వీర్ల వేంకటేశ్వర్‌రావు, ఒంటెల మురళీకృష్ణారెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

శంకరపట్నం మండలంలో..

శంకరపట్నం: కేశవపట్నం, మొలంగూర్ గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, ప్రత్యేక అధికారి దేవేందర్ రావు పరిశీలించారు. ఎంపీడీవో, తహసీల్దార్, ఎంపీవో తదితరులు పాల్గొన్నారు.

పరిశీలించిన అదనపు కలెక్టర్

చొప్పదండి: ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియను అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఆర్నకొండలో పరిశీలించారు. భూపాలపట్నం, చాకుంట, ఆర్నకొండలో దరఖాస్తులను స్వీకరించారు. ఎంపీపీ చిలుక రవీందర్, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో స్వరూప తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

గ్యారంటీలను అర్హులైనవారు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ కోరారు. పట్టణంలోని ఒకటి, రెండు వార్డుల్లో దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. కౌన్సిలర్లు కొట్టె అశోక్, మాదూరి శ్రీనివాస్, మేనేజర్ ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



శంకరపట్నం: పాల్గొన్న నాయకులు



జమ్మికుంట: జెండాకు వందనం చేస్తున్న నాయకులు



గన్నేరువరంలో..

మానకొండూర్: కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. జెండా ఎగరేసి సంబరాలు చేసుకున్నారు. ఎంపీపీ ముద్దసాని సులోచన–శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, నాయకులు సాయిరి దేవయ్య, రామిడి తిరుమల్‌రెడ్డి, రామిడి తిరుపతి, పాండ్రాల కనుకరాజేశం, మీస సత్యనారాయణ, ఇర్ఫాన్, కోండ్ర సురేష్, జిల్లెల చంద్రయ్య, ఆకునూరి మల్లయ్య, కొత్తకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నంలో..

శంకరపట్నం: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. స్వీట్లు, పండ్లు పంచి సంబరాలు చేసుకున్నారు. మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు బసవయ్య, నాయకులు మహేందర్‌రెడ్డి, సర్పంచ్ సంపత్‌రజిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంటలో..

జమ్మికుంట: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, గాంధీ చౌరస్తాలో పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. సీనియర్ నాయకులకు మెమొంటోలు అందజేశారు. వృద్ధులను సత్కరించారు. సుంకరి రమేశ్, గూడెపు సారంగపాణి, సాయిని రవి, చిన్నింటి నాగేంద్ర, పింగిళి రాకేశ్, సలీం, పోనగంటి మల్లయ్య, పూదరి రేణుకశివకుమార్‌గౌడ్, పొనగంటి రవీందర్, కొత్తూరి సాగర్, ప్రభుదాస్, ఎర్రం సతీష్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, సజ్జు, తిరుపతిరెడ్డి, బుర్ర కుమార్‌గౌడ్, బడిగె శ్రీకాంత్, పర్లపల్లి నాగరాజు, ముద్దమల్ల రవి, ఎండీ సలీం, పోతిరెడ్డి మల్లయ్య, పోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రామడుగులో..

రామడుగు: రామడుగు, గోపాల్‌రావుపేట, వెదిర గ్రామాల్లో జరుపుకున్నారు. జెండా ఎగరేశారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పూరెల్ల రాజగోపాల్‌గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, మండల అధ్యక్షుడు బి.తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఆసిఫ్, అజయ్, మాణిక్యం పాల్గొన్నారు.

గన్నేరువరంలో..

గన్నేరువరం: గన్నేరువరంలో మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీపీ లింగాల మల్లారెడ్డి, యువజన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అనిల్, మండల కోఆర్డినేటర్ రవీందర్, సర్పంచులు నర్సింహారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మల్లేశం, చంద్రారెడ్డి, తిరుపతిగౌడ్, శ్రీనివాస్, రాములు, నర్సయ్య, సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కనగర్తిలో..

ఇల్లందకుంట: కనగర్తి గ్రామంలో జిల్లా మత్స్య శాఖ చైర్మన్ బండి మల్లేష్, మట్ట రాజు, ఉప్పుల జనార్దన్‌రెడ్డి, రామిడి వీరారెడ్డి, సదానందం, రామంచ వెంకటేష్, ముద్రబోయిన స్వామి, అరవింద్, అరుణ్, మోహన్‌రావు, తిరుపతిరెడ్డి, మట్ట సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాచపల్లి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. నాయకులు దొంతుల రాజేశం, మడిపెల్లి సంతోష్, మడిపల్లి కుమార్, పసునూటి అన్వేష్, నాగరాజు, ఎండీ బాబర్, మూడేత్తుల సుమన్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

సైదాపూర్‌లో..

సైదాపూర్: మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో జెండావిష్కరించారు. ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభోత్సవంలో మండల నాయకులు పాల్గొన్నారు. మండల అధ్యక్షుడు దొంత సుధాకర్, సీనియర్ నాయకుడు గుండారపు శ్రీనివాస్, మహిళా మండల అధ్యక్షురాలు, ఎంపీటీసీ చాడ చైతన్యరెడ్డి, డీసీసీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కొండాల్ రెడ్డి, లంకదాసరి అరుణమల్లయ్య, చాంద్‌పాషా, కొత్త మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేశ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండిలో..

చొప్పదండి: పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతిగౌడ్ జెండా ఎగరేసి స్వీట్లు పంపిణీ చేశారు. అశోక్, గంగయ్యగౌడ్, రమేశ్‌గౌడ్, రాజశేఖర్, చందు, కైలాసం, శ్రీనివాస్, తిరుపతి, స్వరూప, శంభయ్య, రాజేందర్‌రెడ్డి, మహేశ్, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

వీణవంకలో..

వీణవంక: మండలం కేంద్రంలోని బస్టాండ్ వద్ద మండల అధ్యక్షుడు చింతల శ్యాంసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కొండపాకలో సీనియర్ నాయకుడు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. టీపీసీసీ సభ్యుడు కర్ర భగవాన్‌రెడ్డి, నల్ల కొండాల్‌రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, పైడి కుమార్, తాళ్లపల్లి తిరుమలేశ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ ఒడ్డెపల్లి కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యం కావాలి



మాట్లాడుతున్న వినోద్‌కుమార్

మానకొండూర్: అసెంబ్లీ ఎన్నికల్లోని ఓటమి గురించి ఆలోచన చేయొద్దని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు ఇంట్లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కార్యకర్తలతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ క్యాడర్ ముందుకు వెళ్లే విషయాలపై జనవరి 4న హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు, నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు. జెడ్పీటీసీ శేఖర్, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్, సర్పంచ్ పృథ్వీరాజ్, నాయకులు ఓరుగంటి శేఖర్, కోండ్ర నిర్మల, మధు, మురళి, రాములు, రాజశేఖర్ పాల్గొన్నారు.

బోరుబావికి రూ.1.90లక్షలు మంజూరు

రామడుగు: రామడుగులోని రామాలయం వద్ద బోరుబావి నిర్మాణానికి కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్ ఎంపీ నిధుల నుంచి రూ.లక్ష90వేలు మంజూరు చేశారని బీజేపీ నాయకులు కట్ట రవీందర్, జిట్టవేని అంజిబాబు, పూజారి గోనే మల్లేశం తెలిపారు. పనులను గురువారం ప్రారంభించామన్నారు. ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

తాగునీటి పైపులైన్ లీకేజీ



మరమ్మతులు చేస్తున్న జీపీ సిబ్బంది

శంకరపట్నం: మండల కేంద్రంలో గురువారం తాగునీటి పైపులైన్ లీకేజయ్యింది. పైపులైన్ లీకేజీతో గ్రామస్తులు తాగునీటికి తంటాలు పడ్డారు. తరచూ పైప్‌లైన్లు లీకేజవుతున్నాయని, మరమ్మతు పనులు ఆలస్యంగా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం మరమ్మతు పనులు చేపట్టడంతో సమస్య సద్దుమణిగింది.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

చొప్పదండి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు చొప్పదండి పట్టణంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రతిభ కనబరిచి ఎంపికయ్యాడు. ఈనెల 20 నుంచి 23 వరకు హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని నెట్‌బాల్ విభాగంలో పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థి పి.శ్రీహరి జాతీయస్థాయికి ఎంపికయ్యాడు. జనవరి 1 నుంచి 6 వరకు న్యూఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థి పాల్గొననున్నాడు. విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైద్యుల రాజిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ అభినందించారు.



విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు



అయ్యప్పస్వామి ఆరట్టు ఉత్సవం

శంకరపట్నం: మండల కేంద్రంలో గురువారం అయ్యప్ప స్వాములు ఆరట్టు ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రం నుంచి వంకాయగూడెం అయ్యప్ప స్వామి ఆలయం వరకు శోభాయాత్ర చేపట్టారు. భక్తులు పాల్గొన్నారు.

రైతుబంధు రాలేదు.. వరినాటు వేయలేదు

గంగాధర: నాకు నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది.. అందులో రెండు ఎకరాల్లో వరి పంట సాగు చేస్తున్న.. రైతుబంధు డబ్బులు రాలేదు.. కైకిల్లకు డబ్బులు లేక ఇంకా వరినాటు వేయలేదు.. రైతుబంధు డబ్బులు వచ్చినంక వరినాటేత్త.. నాటెందుకు వేయలేదని అడిగిన మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్‌కు లింగాల నర్సయ్య అనే రైతు ఈవిధంగా సమాధానమిచ్చాడు. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో కలిసి జగిత్యాల వైపు వెళ్తున్న వినోద్‌కుమార్ మంగపేట శివారులోని వ్యవసాయ పొలాల వద్ద ఆగారు. అక్కడే ఉన్న రైతు నర్సయ్యతో మాట్లాడుతూ రైతుబంధు డబ్బులు ఖాతాలో పడ్డాయా అని ఆరా తీశారు. వరినారు ఎదిగినా ఎందుకు వేయలేదని ప్రశ్నించగా.. వేయడానికి కూలి డబ్బులు లేవని, రైతుబంధు సాయమందలేదని, అందుకే వేయలేదని సమాధానమిచ్చాడు.



రైతుతో మాట్లాడుతున్న వినోద్‌కుమార్